క్లుప్తంగా

పీహెచ్‌సీకి కుర్చీలు బహూకరణ

భట్టిప్రోలు: ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వాసవీ క్లబ్ జిల్లా ఇన్‌చార్జ్ విశ్రాంత ఉపాధ్యాయులు బొలిశెట్టి శ్రీనివాసరావు (బీఎస్సార్) సోమవారం ఆరు కుర్చీలను అందచేశారు. కుర్చీలను అందించేందుకు ముందుకు వచ్చిన శ్రీనివాసరావు సేవలను పలువురు కొనియాడారు. కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది, వాసవీక్లబ్, సత్యసాయి బాబా ట్రస్ట్ నిర్వాహకులు పాల్గొన్నారు.

బీమా నగదు అందజేత



నగరం: నగరం గ్రామానికి చెందిన సనకా వెంకటేశ్వరరావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో వైఎస్సార్ బీమా నగదును సోమవారం కుటుంబ సభ్యులకు ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ వెంకటేశ్వరరావు కుటుంబసభ్యులకు వైఎస్సార్ బీమా పథకం కింద మట్టి ఖర్చుల నిమిత్తం రూ.10 వేలు, రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణారావు అందించిన రూ.20 వేల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇంకోల్లు రామకృష్ణ, ఎంపీటీసీ ఉప్పాల వెంకటేశ్వరావు, వేల్ఫేర్ అసిస్టెంట్ కుందన పాల్గొన్నారు.

స్పందనకు మూడు అర్జీలు

రేపల్లె రూరల్: స్పందన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో పార్థసారధి కోరారు. స్థానిక కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో అర్జీలను స్వీకరించి అనంతరం మాట్లాడారు. ఆస్తిపన్నుపై వడ్డీ రాయితీ అంశాన్ని పరిశీలించాలని పట్టణాభివృద్ధి సంఘ కార్యదర్శి సీవీ మోహనరావు ఫిర్యాదు అందించారన్నారు. అదే విధంగా 28వ వార్డులో శిథిలావస్థకు చేరిన గృహం నుంచి విష పురుగుల సంచారం అధికంగా ఉందని, యజమానితో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని ఒక అర్జీ అందిందన్నారు. తనకు తెలియకుండా తనపేరుపై ఏర్పాటు చేసిన విద్యుత్ కనెక్షన్‌ను తొలగించాలని ఒక ఫిర్యాదు అందిందన్నారు. సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తామని ఆయాశాఖల అధికారులను ఆదేశించినట్లు చెప్పారు.

సబ్సిడీ పథకాలను వినియోగించుకోవాలి

ఏట్రావారిపాలెం(కర్లపాలెం):వ్యవసాయ సబ్సిడీ పథకాలను రైతులు వినియోగించుకోవాలని గ్రామ సర్పంచ్ చీరాల వెంకటలక్ష్మి తెలిపారు. వైఎస్సార్ యంత్ర సేవా పథకంలో భాగంగా సోమవారం ఏట్రావారిపాలెం సచివాలయం వద్ద రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా తైవాన్ స్ప్రేయర్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ వ్యవసాయ సహాయకురాలు పూజశ్రీ మాట్లాడుతూ వైఎస్సార్ యంత్ర సేవా పథకంలో భాగంగా కమ్యూనిటీ హైరింగ్ సెంటర్ గ్రూపు రైతులకు సబ్సిడీలో ట్రాక్టరు, 4 తైవాన్ స్ప్రేయర్లు అందజేస్తున్నామని తెలిపారు. ఈ పథకంలో బ్యాంకు రుణం 50శాతం, ప్రభుత్వ సబ్సిడీ 40శాతం పోను రైతులు 10శాతం నగదు చెల్లిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ చీరాల సత్యనారాయణరెడ్డి, కార్యదర్శి డి.పద్మావతి, నాయకులు చీరాల శ్రీనివాసరెడ్డి, గ్రామ వలంటీర్లు తదితరులు ఉన్నారు.

నలుగురు జూదరుల అరెస్ట్

చెరుకుపల్లి: పేకాట శిబిరంపై దాడులు నిర్వహించి నలుగురు జూదరులను అదుపులోకి తీసుకున్న సంఘటన మండలంలోని గుళ్లపల్లి గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సీఐ దేవర శ్రీనివాస్ వివరాల మేరకు తమకు అందిన సమాచారంతో గుళ్ళపల్లి గ్రామంలో దాడులు నిర్వహించామన్నారు. గ్రామ సమీపంలోని కాల్వ కట్టపై నలుగురు వ్యక్తులు పేకాట ఆడుతూ పట్టుబడ్డారన్నారు. వీరిని అదుపులోకి తీసుకుని వీరి వద్ద ఉన్న పేక ముక్కలను, రూ.1100ల నగదును స్వాధీనం చేసుకుని చెరుకుపల్లి పోలీసు స్టేషన్‌లో అప్పగించినట్లు చెప్పారు.

ఈద్గాల వద్ద పారిశుద్ధ్య పనులు చేపట్టాలి

నెహ్రూనగర్: రంజాన్ పండుగ రోజున ప్రార్థనలు జరుపుకొనే ఈద్గాల వద్ద ప్రత్యేక పారిశుద్ధ్య పనులతో పాటు మౌలిక సదుపాయాల్ని కల్పించాలని కోరుతూ సోమవారం అంజుమన్ కమిటీ సభ్యులు మేయర్ కావటికి సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత బస్టాండ్ వద్ద ఉన్న ఉర్దూ బాయ్స్ పాఠశాలతో పాటు పొన్నూరు రోడ్డులోని బీఈడీ కళాశాల వద్ద ఈద్గాతో పాటు నగరంపాలెం రోడ్డులోని అంజుమన్ ఇస్లామియా ఈద్గాలో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు, జంగల్ క్లియరెన్స్, తాగునీరు, టెంట్లు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు షేక్ మహమూద్, ఖాజా మొహిద్దీన్ చిష్టి, అంజుమన్ కమిటీ ప్రెసిడెంట్ మహమ్మద్ కర్నూమ, సెక్రటరీ సయ్యద్ అబ్దుల్ సలాం, డైరెక్టర్ హిదాయత్, కమిటీ సభ్యులు మస్తాన్ షరీఫ్, షారూఖ్, బాబు, ఖాజా పాల్గొన్నారు.

అందరినోట.. 'జగనన్నే మా భవిష్యత్'

- అన్నిచోట్లా విశేష స్పందన
- ప్రతి ఇంటా ఆప్యాయంగా పలకరింపులు



నందిరాజుతోటలో ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు, స్టిక్కర్లు అంటిస్తున్న నాయకులు



వేమవరంలో జగనన్న ఫొటోకు దండంపెట్టి తన అభిమానాన్ని చాటుకుంటున్న వృద్ధుడు



భట్టిప్రోలులో ఐదు ప్రశ్నలను అడిగి సమాధానం స్వీకరిస్తున్న ప్రజా ప్రతినిధులు, కన్వీనర్



8వవార్డులో కార్యక్రమం నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ కట్టా మంగ



చావలి గ్రామంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో జెడ్పీటీసీ గాజుల హేమలత



పేరలిలో జగనన్నే మా భవిష్యత్ ప్రచార పత్రికలను అందజేస్తున్న కన్వీనర్



మోళ్లగుంటలో కార్యక్రమం నిర్వహిస్తున్న మండల ఉపాధ్యక్షుడు వెంకటేశ్వరరావు

బాపట్ల: జగనన్నే మా భవిష్యత్ అంటూ వైఎస్సార్ సీపీ చేపట్టిన కార్యక్రమానికి విశేష స్పందన కనిపిస్తుంది. బాపట్ల మండలంలోని నందిరాజుతోట గ్రామంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పీటా వేణుగోపాల్, మోర్ల సముద్రాలగౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్ళి జగనన్నే మా భవిష్యత్ స్టిక్కర్లను అంటించే కార్యక్రమం సోమవారం నిర్వహించారు. నాయకులకు ప్రతిఇంటా ఆప్యాయంగా పలకరింపుల మధ్య కార్యక్రమం జరిగింది.ఈకార్యక్రమంలో పీటా వెంకటేశ్వర్లు,పీటా భాస్కర రావు, కర్రి రాజ్యలక్ష్మీ, పీటా శ్రీనివాసరావు, షేక్.సుభాని తదితరులు పాల్గొన్నారు.

భట్టిప్రోలు: జగనన్నే మా భవిష్యత్–మా నమ్మకం నువ్వే జగనన్న అనే కార్యక్రమం సోమవారం 4వ రోజు భట్టిప్రోలు మండలంలో దిగ్విజయంగా కొనసాగింది. ఈ సందర్భంగా జేసీఎస్ మండల ఇన్‌ఛార్జ్ గోవర్ధనగిరి శేషాచల శ్రీనివాసరావు(చినబుజ్జి) ఆధ్వర్యంలో సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు, వలంటీర్లు గ్రామాల్లో ఇంటింటికి తిరిగారు. ఐదు ప్రశ్నలను అడిగి వారి సమాధానాలను స్వీకరించారు. వారి ఇళ్లకు స్టిక్కర్లు అంటించి వారిచే మిస్‌డ్ కాల్ చేయించారు. మండలంలోని సూరేపల్లి పంచాయతీ పరిధిలో ఓ వృద్ధుడు జగనన్న ఫోటోకు దండంపెట్టి తన అభిమానాన్ని చాటుకున్నాడు. భట్టిప్రోలు సర్పంచ్ దారా రవి కిరణ్మయికి బుక్‌లెట్‌ను గృహసారధి పెరికల శ్యామ్ అందించి ఐదు ప్రశ్నలను అడిగి వారి సమాధానాలను స్వీకరించారు. ఐలవరం సచివాలయాల పరిధిలో కూడా ఈ కార్యక్రమం కొనసాగింది. భట్టిప్రోలు–1, 2 సచివాలయాల పరిధిలో జరిగిన కార్యక్రమాలలో ఈడిగ కార్పొరేషన్ డైరెక్టర్ పడమట శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ కొతరపు పిచ్చయ్య శాస్త్రి, ఎంపీటీసీ సభ్యురాలు కొతరపు పద్మావతి, తలకొల యలమంద, వేల్పూరి బాలసుబ్రహ్మణ్యం, షేక్ అబ్దుల్ కరీమ్, మద్దుల రామ్‌ప్రకాష్ (రాముడు), పెరికల శ్యామ్, చేబ్రోలు నాగార్జున, దాసరి ఫణీంద్ర సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులు, వలంటీర్లు పాల్గొన్నారు.

వేమూరులో...

వేమూరు: జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో ద్వారా గ్రామ సచివాలయం కన్వీనర్లు, వలంటీర్లు, గృహ సారధులు ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం సంక్షేమ పథకాలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. సోమవారం వేమూరులో అంబేద్కర్ నగర్‌లో జగనన్నే మా భవిష్యత్, మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోగంటి లవకుమార్, దున్నా మేరీసుబాబు, పిల్లి శ్యాంబాబు, అమర్తలూరు వెంకయ్య, ప్రసాద్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

చావలిలో..

చావలి (వేమూరు): జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగిందని జడ్పీటీసీ గాజుల హేమలత తెలిపారు. చావలి గ్రామంలో సోమవారం ప్రతి ఇంటికీ వెళ్లి ఇంటి యజమాన్యం అనుమతితో సెల్ ఫోన్‌లకు సీక్కర్లు అంటించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ప్రతి ఇంటికీ స్టీకర్లు అంటించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో గాజుల మోహన్, గాజుల భాను ప్రకాశ్, గాజుల వెంకట కిష్టారావు, వలంటీర్లు, గృహ సారధులు పాల్గొన్నారు.

పేరలిలో....

పేరలి (కర్లపాలెం): గత ప్రభుత్వం కంటే ప్రస్తుత ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వలన మీ కుటుంబానికి మేలు జరిగితే సీఎం జగనన్నను దీవించండని సచివాలయాల కన్వీనర్ సమ్మెట వెంకటేశ్వరరెడ్డి, జెడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. సోమవారం పేరలి గ్రామ పంచాయతీలో మల్లెల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. వెంకటేశ్వరరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి ఇరువురు ప్రతి ఇంటికీ వెళ్ళి మా నమ్మకం నువ్వే జగన్ పోస్టర్లు అంటించి సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేశారు. ఈ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలను డైరెక్టర్‌గా బ్యాంక్ అకౌంట్‌కు కానీ వలంటీర్ల ద్వారా కానీ అందజేయటం మీకు సంతోషం కలిగిస్తుందా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు కాగిత బుల్లియ్య, సచివాలయ కన్వీనర్‌లు, గృహసారధులు, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

రేపల్లెలో 'మా నమ్మకం నువ్వే జగన్'

రేపల్లె: రేపల్లె నియోజకవర్గంలో జగనన్న మా భవిష్యత్–మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని సోమవారం నాల్గవ రోజు జరిగింది. పట్టణం, పంచాయతీలలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కౌన్సిలర్‌లు, సచివాలయాల కన్వీనర్‌లు, గృహసారధులు ప్రతి ఇంటిని పలకరిస్తూ గత నాలుగు సంవత్సరాల కాలంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో సంక్షేమ పథకాల ద్వారా అందిన లబ్ధిని వివరిస్తూ చంద్రబాబు చేసిన మోసాలను ప్రజలకు వివరిస్తున్నారు. 8వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ కట్టా మంగ, 23వవార్డులో కౌన్సిలర్ తులసీ దుర్గాప్రసాద్, మండలంలోని మోళ్లగుంట గ్రామంలో మండల ఉపాధ్యక్షుడు పీతా వెంకటేశ్వరరావు తదితరులు ప్రచారం నిర్వహించారు. అదేవిధంగా పట్టణ, మండలంలో ఆయా వార్డుల కౌన్సిలర్‌లు, పంచాయతీల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ముమ్మరంగా ప్రచారం చేశారు.

కాకుమానులో ఘనంగా ఆలయ వార్షికోత్సవం



కాకుమాను: మండలం కేంద్రం కాకుమానులో వేంచేసి ఉన్న శ్రీదేవి, భూదేవి చెన్నకేశవ స్వామి దేవస్థానంలో సోమవారం స్వామి వారి వార్షిక కల్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా కన్నుల పండువలా జరిగింది. ఉదయాన్నే స్వామి వారి దంపతులను పట్టు వస్త్రాలతో విశేషంగా అలంకరించి గ్రామంలో గ్రామోత్సవం నిర్వహించారు. స్వామి వారి కల్యాణ మహోత్సవంలో రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారి మేకతోటి దయాసాగర్, గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త నల్లమోతు (ఏరీస్) రత్తయ్య దంపతులు పాల్గొని స్వామి వారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. స్వామివారి కల్యాణ మహోత్సవం సందర్భంగా దేవాలయ ప్రాంగణంలో అన్న సంతర్పణ కార్యక్రమంలో నిర్వహించారు. కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి జిల్లా చైర్మన్ నల్లమోతు శివరామకృష్ణ, తెలగాయపాలెం సర్పంచ్ చింతల రాహేలమ్మ, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఏర్పాట్లను దేవాలయ ఈఓ అశోక్, కమిటీ సభ్యులు పర్యవేక్షించారు. అనంతరం మేకతోటి దయాసాగర్ కొండపాటూరులో వేంచేసి ఉన్న శ్రీ పోలేరమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట పార్టీ నాయకులు గేరా పున్నారావు, తదితరులు ఉన్నారు.

పెదనందిపాడులో ఉచిత వైద్య శిబిరం

పెదనందిపాడు: బుధవారం పెదనందిపాడులో కాటూరి హాస్పిటల్స్ అండ్ మెడికల్ కళాశాల అధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ చల్లా మోహన్‌రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. డాక్టర్ చల్లా మోహన్‌రావు మాట్లాడుతూ పెదనందిపాడు ఆర్ట్స్ అండ్ సైన్సెస్ కళాశాలలో ఆదివారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఈ వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని, ఈసీజీ, ఆర్‌బీఎస్, ఎల్‌పీటీ, సెరమ్, బీపీ, బీఎండీ, పీఎఫ్‌టీ, సీబీపీ తదితర టెస్టులు చేస్తారని, ఆరోగ్య శ్రీ కార్డులు లేని వారికి కూడా పరీక్షలు చేస్తామన్నారు.

క్లారినెట్ విద్వాంసుడు శ్రీనివాస్‌కు సన్మానం



తెనాలి అర్బన్: నందమూరి తారక రామారావు శత జయంతి ఉత్సవాల్లో భాగంగా పెమ్మసాని థియేటర్‌లో సోమవారం బంగారు మనిషి చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించారు. మంగళవారం కథానాయకుడు చిత్రాన్ని ప్రదర్శించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతరం క్లారినెట్ విద్వాంసుడు కోడూరు శ్రీనివాస్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఐతగోని గోపి, తురకారపు లక్ష్మీనారాయణ, కర్నాటి లక్ష్మయ్య, భీమనపల్లి సత్యం, కాటం సాంబయ్య, కాటం రవికుమార్, సోమవరపు సాంబశివరావు, ఈదర శ్రీనివాసరావు, దేవరపల్లి భవాని, ఎన్టీఆర్ జగన్, ముప్పనేని రాఘవరావు, గుమ్మడి ప్రసాద్, పినపాటి రవీంద్ర, ముళ్లపూడి వెంకట్, పాల్గొన్నారు.

పోలీసు స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ



పట్నంబజారు: గుంటూరు జిల్లా ఎస్పీ ఆరీఫ్ హఫీజ్ సోమవారం కొత్తపేట పోలీసు స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా స్టేషన్ పరిసర ప్రాంతాల్ని పరిశీలించి, సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. పెండింగ్‌లో ఉన్న కేసుల్ని త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలని సూచించారు. అనంతరం పలు రికార్డులు పరిశీలించారు. కొత్తపేట పీఎస్ ఎస్‌హెచ్‌ఓ శీలం శ్రీనివాసరెడ్డిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎస్పీతోపాటు ఈస్ట్ డీఎస్పీ సీతారామయ్య, ఇతర అధికారులు పాల్గొన్నారు.

వెల్లటూరులో వంతెన నిర్మాణ పనులకు శంకుస్థాపన



వెల్లటూరులో వంతెన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న పాస్టర్లు, సంఘు పెద్దలు

వెల్లటూరు(భట్టిప్రోలు): మండల పరిధిలోని వెల్లటూరు శ్మశానవాటికకు చేరుకునేందుకు రూ. 10 లక్షల వ్యయంతో వంతెన నిర్మాణ పనులను సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ శ్మశానవాటికకు చేరుకోవాలంటే నానాయాతనలు పడాల్సిన పరిస్థితి నెలకొంది. ఇక వర్షాలు, వరదలు వచ్చినప్పుడు ఐతే పడరాని తిప్పలు పడాల్సి వచ్చేది. దళితవాడ వాసుల చిరకాల కోరికను తీర్చేందుకు సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున ముందుకు వచ్చారు. ఇందుకు రూ. 10 లక్షల గ్రాంట్‌ను మంజూరు చేయించారు. వంతెన నిర్మాణ పనులకు పాస్టర్లు సీహెచ్ స్టీవెన్‌సన్, డేవిడ్ జె. జోసఫ్, ఫరీద్‌లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో సంఘ పెద్దలు మేరుగ చలంబాబు, దాసరి రామారావు, చీకటి కోటేశ్వరరావు, దాసరి రామారావు, డొక్కా రామారావు, నున్నం ఆనంద్, పంచాయతీ రాజ్ ఎఈ కె. శేతు రామచంద్రరరావు, ఇంజినీరింగ్ అసిస్టెంట్ కె. అనిల్ పాల్గొన్నారు.

ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్‌లో ఐలవరం విద్యార్థులు



తిలకిస్తున్న విద్యార్థులు,వివిధ దేశాల విద్యా శాఖాధికారులు

ఐలవరం(భట్టిప్రోలు): మండల పరిధిలోని ఐలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సోమవారం వియత్నాంలోని హోచీమింగ్ సిటీలో జరిగిన ఇంటర్నేషనల్ కానెన్ఫరెన్స్‌కు వర్చువల్‌గా హాజరయ్యారు. సుమారు 8 దేశాలు పాల్గొన్న ఈ కాన్ఫరెన్స్‌కు భారతదేశం నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని బాపట్ల జిల్లా భట్టిప్రోలు మండలం ఐలవరం విద్యార్థులు ప్రాతినిధ్యం వహించారు. ఈ సందర్భంగా ఐలవరం విద్యార్థులు ఏపీలోని నూతన విద్యా సంస్కరణలు, తమ పాఠశాలలో అవలంబిస్తున్న వినూత్న కార్యక్రమాలను గూర్చి వివరించారు. ఈ కార్యక్రమానికి మలేషియా, సింగపూర్, ఫిలిప్పీన్స్, కంబోడియా, జపాన్, సౌత్‌కొరియా, శ్రీలంక దేశాలు వారి విద్యా రంగంలో వస్తున్న మార్పులను గూర్చి వివరించారు. వియత్నాం దేశంలోని విద్యాశాఖ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. దీనికి 500ల మందికి పైగా విద్యా శాఖాధికారులు హాజరయ్యారు. ఐలవరం విద్యార్థులు రూపొందించిన పవర్‌పాయింట్ ప్రజంటేషన్ చాలా మందిని ఆకర్షించడమే కాక ఆసక్తిని కలిగించింది. ఈ కార్యక్రమాన్ని ఐలవరం హైస్కూల్ ఆంగ్లోపాధ్యాయులు పచ్చారు హరికృష్ణ మిగిలిన దేశాల ఉపాధ్యాయులు పాల్గొని వారి దేశాలలో విద్యా వ్యవస్థలో వస్తున్న మార్పులను వివరించారు.

85 మందికి వైద్యసేవలు



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

రేపల్లె: పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల ఆవరణంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ రేపల్లె బ్రాంచ్ ఆధ్వర్యంలో విజయవాడకు చెందిన అనుమై బేబీ ఆసుపత్రి వారిచే సోమవారం తల్లి–బిడ్డల వైద్యశిబిరం నిర్వహించారు. శిబిరాన్ని ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి కమిటీ వైస్‌చైర్మన్ డాక్టర్ వేజళ్ల పూర్ణానంద్ ప్రారంభించారు. శిబిరంలో వైద్యులు సుజాత, మణిలు గర్భిణులు, 85 మంది బాలింతలు, గర్భిణులు, పిల్లలకు వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. శిబిరానికి హాజరైన గర్భిణులు, బాలింతలకు సత్యసాయి సేవా సమితి సభ్యులు రొట్టెలు, పాలు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్రాంచ్ వైస్ చైర్మన్ డాక్టర్ వసంతం వీర రాఘవయ్య, నగరం మెడికల్ ఆఫీసర్ సురేంద్రనాథ్, మార్కెటింగ్ మేనేజర్ అనిల్ కుమార్, సొసైటీ సభ్యులు మోపిదేవి వెంకటేశ్వరరావు, అడుసుమల్లి ప్రభాకర్ రావు, సయ్యద్ కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన చేపట్టండి



లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తున్న ఎంపీడీవో శ్రీనివాసులు, హౌసింగ్ ఏఈ సుబ్బారావు

కొల్లిపర: లబ్ధిదారులంతా జగనన్న కాలనీల్లో వెంటనే ఇళ్ల నిర్మాణాల్ని చేపట్టాలని ఎంపీడీవో పి.శ్రీనివాసులు, హౌసింగ్ ఏఈ సుబ్బారావు చెప్పారు. మండలంలోని వివిధ గ్రామాలల్లోని లబ్ధిదారుల వద్దకు సోమవారం స్వయంగా అధికారులు వెళ్లి గృహ నిర్మాణాలపై వారికి అవగాహన కల్పించారు. కాలనీల్లో ప్రభుత్వం కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు, నిర్మాణాలకు ఇస్తున్న ముడి సరుకు, బిల్లుల మంజూరు, డ్వాక్రా మహిళలకు ఇంటి నిర్మాణాలపై రుణాల మంజూరు గురించి వివరించారు.

మద్దతు ధరకు కొనుగోలు చేయాలి



వినతి పత్రం అందచేస్తున్న ఏపీ రైతు సంఘం నిర్వాహకులు

భట్టిప్రోలు: మొక్కజొన్న పంటను ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్‌లో భాగంగా ఎంపీడీవో గుమ్మా చంద్రశేఖరరావు, మండల వ్యవసాయ శాఖాధికారి గొల్లపోతు మీరయ్యకు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం బాపట్ల జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ వి.వెంకట్రామయ్య మాట్లాడుతూ మొక్కజొన్న పంటకు మద్దతు ధర రూ. 1960 నిర్ణయించిందని.. ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా పంటను మద్దతు ధరకు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు.

కార్యక్రమంలో మండవ నాగేశ్వరరావు, జి.నాగరాజు, ఎం. సత్యన్నారాయణ, జి. సుధాకర్, డి. సత్యన్నారాయణ, వేములపల్లి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

వైద్య సిబ్బందిపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



సీఐ వెంకట్రావుకు ఫిర్యాదు అందజేస్తున్న వైద్యులు

తెనాలి రూరల్: ప్రైవేటు వైద్యశాలలో సిబ్బందిపై దౌర్జన్యం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు వైద్యులు పోలీసుల్ని కోరారు. పట్టణ పాత ప్రభుత్వ వైద్యశాల సమీపంలోని ఓ వైద్యశాలకు అపస్మారకస్థితిలో ఉన్న ఓ పాపను గుర్తు తెలియని వ్యక్తులు ఆదివారం రాత్రి తీసుకువచ్చారు. వైద్యం సరిగా చేయడంలేదని డ్యూటీలో ఉన్న డాక్టర్‌తో పాటు సిబ్బందిపై దౌర్జన్యం చేసి దాడి చేశారు. దీనికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తెనాలి శాఖ అధ్యక్షుడు డాక్టర్ కోటినాగయ్య, వైద్యులు టూ టౌన్ సీఐ ఎస్. వెంకట్రావును సోమవారం కలసి దాడి చేసిన వారిపై ఫిర్యాదు చేశారు.

• ఇఫ్తార్ టైం..



పొన్నూరు మర్కజ్ మసీద్ వద్ద ఏర్పాటు చేసిన ముస్లిం ఆధ్యాత్మిక మత ప్రార్థనలో సోమవారం పొన్నూరు శాసనసభ్యుడు కిలారి వెంకట రోశయ్య పాల్గొన్నారు. స్థానిక ఇటికంపాడురోడ్డులోని మసీద్ వద్ద ఎంఎం యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే కిలారి పాల్గొని ముస్లిం,మైనార్టీసోదరులకు పవిత్ర రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ముస్లిం మత పెద్దలు ఏర్పాటుచేసిన మత ప్రార్థనలో పొన్నూరు శాసనసభ్యుడు కిలారి వెంకట రోశయ్య పాల్గొన్నారు. ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే భోజనాలను వడ్డించి ప్రారంభించి అందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఇఫ్తార్ విందు కార్యక్రమంలో రాష్ట్ర ముస్లిం మైనారిటీ కమీషన్ సభ్యుడు షేక్ సైపుల్లా, అంజుమన్ కమిటీ అధ్యక్షుడె షేక్ మాము, ఎంఎం యూత్ సభ్యులు, జానీ భాష, అక్బర్ వలి, వలి బాషా, మత పెద్దలు, ఆకుల వెంకటేశ్వరరావు, దాసరి నారాయణరావు, అల్లా భాషా, బొద్దులూరి రంగారావు, వివిధ గ్రామాలకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. –పొన్నూరు(చేబ్రోలు)

'స్పందన'కు ఎనిమిది దరఖాస్తులు

తెనాలి: సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన సమావేశంలో వివిధ ప్రాంతాల్నుంచి వచ్చిన ప్రజలు ఎనిమిది అర్జీల్ని సమర్పించారు. సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ వాటిని స్వీకరించారు. అర్జీదారుల్ని స్వయంగా పలకరించి, వారి సమస్యల్ని తెలుసుకున్నారు. సంబంధిత అధికారులకు పంపి, నిర్ణీత వ్యవధిలో పరిష్కారానికి కృషి చేస్తామని హామీనిచ్చారు.

డాక్టర్ రోహితకు ఉమెన్ ఎంపవర్‌మెంట్ ఎక్సెలెన్స్ అవార్డు



గుంటూరు మెడికల్: నగరానికి చెందిన జనరల్ ఫిజిషియన్ డాక్టర్ చిటితోటి రోహితకు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఉమెన్ ఎంపవర్‌మెంట్ ఎక్సెలెన్స్ అవార్డు లభించింది. డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం మెమోరియల్ ట్రస్టు ఇంటర్నేషనల్ సంస్థ హైదరాబాద్‌లో ఆదివారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో అవార్డును అందజేసింది. డాక్టర్ రోహిత చిత్తశుద్ధితో చేస్తున్న ఉత్తమ వైద్య సేవలకు అవార్డు అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఆమె మంగళగిరి ఎన్నారై వైద్య కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. అవార్డు అందుకున్న డాక్టర్ రోహితకు రేడియాలజిస్టుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చిటితోటి కిశోర్‌కుమార్, గుంటూరుకు చెందిన పలువురు రేడియాలజిస్టులు, జనరల్ ఫిజీషియన్లు సోమవారం అభినందనలు తెలిపారు.